





మాఫియా డాన్
యాంటీ మాఫియా
స్క్వాడ్‌కు
చీఫ్ అయితే?

అప్పు చెల్లించని
వైభవ్‌ని కిడ్నాప్ చేసిన
కుబేరుడు

# విజయార్కె
# 4
# నవలలు







డ్రగ్స్‌కు బానిసై
ఉరికి సిద్ధమైన
ఆ అమ్మాయి ఎవరికి
టార్గెట్?

# విజయార్కె

దేవుడితో రచయిత
ఏం మాట్లాడాడు?
వ్యక్తిత్వ వికాసం

# విజయార్కె నాలుగు నవలలు

by

VIJAYARKE

Website : www.manrobo.com

Price : Rs.200/-

First Edition : September 2020

Cover Page Concept

MANROBO CREATIONS

Cover page

Srikanth

copies available at

kinige.com

manrobocrations@gmail.com

www.manrobo.com




## అంకితం

ప్రపంచపటంలో మాఫియా
కనిపించని క్షణానికి...

-రచయిత

# అండర్‌వరల్డ్
## GOD FATHER

ఒక నిద్రలేని రాత్రి నా అంతరంగ పుస్తకాన్ని విప్పి చదువు.

రక్తంతో నేను రాసిన ప్రతీ అక్షరంలో ద్వేషాన్ని మాత్రమే చూడకు.

ఆ ద్వేషం వెనుక రగులుతున్న అగ్నిపర్వతాన్ని చూడు. ఆ అగ్నిపర్వతం విరజిమ్మే ఆవేదన అనే నిప్పురవ్వలను చూడు.

ఆ నిప్పురవ్వలను భరించే శక్తి నీకున్నా ఆ అగ్నిపర్వతాన్ని అక్కున చేర్చుకునే హృదయం, సాహసం నీకున్నా అప్పుడు... అప్పుడు నా గుండె తలుపు తట్టి చూడు.

ఓ కన్నీటిచుక్క ఇలా అన్నది.

***

వెలవెలపోయిన లాడ్జింగ్‌లా ఖైదీల్లేక బోసిగా వుందా పోలీస్‌స్టేషన్. హిరణ్యుడి కడుపున ప్రహ్లాదుడు పుట్టినట్టు ఆ స్టేషన్ ఎస్ఐ దగ్గర రామబ్రహ్మం, పరమశివం కానిస్టేబుల్స్‌గా పని చేస్తున్నారు.

ఆ స్టేషన్ ఎస్ఐ పేరుకు మాత్రమే కాదు ప్రవర్తనకు కూడా సరిపోయే పేరే పెట్టుకున్నాడు దుర్జన్‌రావని. ఆ పోలీస్‌స్టేషన్‌లో గత కొంతకాలంగా ఖైదీలు కనబడ్డంలేదు. అలా అని ఆ ఏరియా నేరస్తులు లేక సుభిక్షంగా

వుందని కాదు.

ఏ నెల ముడుపులు ఆ నెల ముడుతాయి దుర్జన్‌రావుకు. కేవలం జీతం మీదే అయితే కట్టుకున్న భార్యని మాత్రమే అదీ కొద్దిగా సంతృప్తి పర్చగలంకానీ సెకండ్, థర్డ్ సెటప్‌లు మెయింటెన్ చేయలేమన్న దూ(దు)రాలోచన వున్న ఎస్ఐ కనుకనే డ్యూటీలో చేరిన మొదటి సంవత్సరం పూర్తి కాకుండానే నగరం నడిబొడ్డున ఓ ప్లాటు కొనగలిగాడు.

రామబ్రహ్మం, పరమశివం ఇద్దరూ పరమశివభక్తులు. వృత్తికి అన్యాయం చేయడం మహాపాపం అని నమ్మేవాళ్లు. అందుకే ఇప్పటికీ అదే పేదరికంలో, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుండే మన దేశ ప్రగతిలా వున్నారు.

రాత్రి పది దాటింది.

ముసురు పడుతోంది. తుఫాన్ వల్ల గత వారం రోజులుగా కర్ఫ్యూలా వుంది నగరం. వారంరోజుల నుండి ముసురు పడుతూనే వుంది. దానికి తోడు వణికించే చలి.

స్టేషన్ ముందున్న పాతకాలం బెంచీ మీద కూచున్నారు రామబ్రహ్మం, పరమశివం.

“మనిషన్నాక ఏదో ఒకటి సాధించాలిగదా”! బీడీని వెలిగించుకుంటూ అన్నాడు పరమశివం.

ఎక్కువగా రాత్రిపూట ఇలాంటి నిత్యసత్యాలు మాట్లాడ్డం పరమశివంకు అలవాటు. భార్య గయ్యాళితనాన్ని భరించలేక ఎప్పుడూ స్టేషన్‌లోనే కాలం గడుపుతాడు.

“అవుననుకో... కానీ మనలాంటి పోలీసులు ఏం సాధిస్తారు!” నిస్పృహగా అన్నాడు రామబ్రహ్మం.

“అదే వద్దంటాను! మనిషికి అశావాదం ముఖ్యం. ముందుగా వేడి వేడి ఇరానీ ఛాయ్ తాగుదాం. అప్పుడు మనం ఏదో ఒకటి సాధించాలనే ఉత్సాహం వస్తుంది” పరమశివం లేస్తూ అన్నాడు.

“అదీ విషయం. నీకు ఛాయ్ తాగాలని వుందని చెప్పొచ్చుగా. అయినా

స్టేషన్‌లో మనిద్దరమే వున్నాం. పైగా కొత్తగా వచ్చిన ఎస్‌పి చండశాసనుడు. ఒకవేళ ఇటువైపు వచ్చాడా... మన పని సరి'' భయంగా అన్నాడు రామబ్రహ్మం.

''నీకన్నీ భయమే. అయినా ఈ రోజు జీవితంలో అనుకోని మలుపు తిరుగుతుందని జాతకఫలంలో వుంది'' రామబ్రహ్మాన్ని ఇరానీ హోటల్‌కు తీసుకెళ్లాలని అన్నాడు.

నగరానికి దూరంగావున్న పోలీస్‌స్టేషన్ అది. ఆ స్టేషన్‌లో వుంది ఇద్దరే. ఎస్‌ఐ తెల్లారాక ఎప్పుడైనా టిఫిన్ చేయాలంటే మాత్రమే స్టేషన్‌కు వస్తాడు.

''తప్పదంటావా!'' లేస్తూ అన్నాడు రామబ్రహ్మం. నవ్వుతూ లేచాడు పరమశివం.

ఆ క్షణం తమ జీవితంలో నిజంగా మలుపుతిప్పే సంఘటన జరుగుతుందని వాళ్లిద్దరికీ తెలియదు.

***

పాములా మెలికలు తిరిగిన ఆ తారురోడ్డు మీద కారు వేగంగా వెళ్తూంది. ముసురు కురుస్తుండడం వల్ల ముందు ఏమీ కనిపించడం లేదు. పైగా చీకటి.

డ్రైవింగ్ సీట్లో కూర్చున్న రాబర్ట్‌కు అంత చలిలోనూ మొహమంతా చెమటలు పట్టింది. రోడ్డుకిరువైపులా చీకట్లు. స్ట్రీటు లైట్లు లేవు. ఒక విధంగా సిటీ చివరి అంచు.

రాబర్ట్‌కు చాలా టెన్షన్‌గా వుంది. అలా అని రాబర్ట్ పిరికివాడు కాదు. అతనో ప్రొఫెషనల్ కిల్లర్. కారు కుదుపులకు డిక్కీలోవున్న గోనెసంచి అటూ ఇటూ వూగుతూ శబ్దం చేస్తోంది.

ఎంతోమందిని నిర్దాక్షిణ్యంగా చంపిన రాబర్ట్ క్షణక్షణం టెన్షన్‌గా ఫీలవుతున్నాడు. వెనుక డిక్కీలో గోనెసంచిలో వున్నది మామూలు శవం కాదు.

ఓ సిబిఐ ఆఫీసర్‌ది. ఈ విషయం ఇప్పటికే అన్ని పోలీస్‌స్టేషన్‌లకు

# పైసా వసూల్ @ కుబేరాయనమః

## విజయార్కె



**వే**ల సంవత్సరాల క్రితం శ్రీవేంకటేశ్వరుడు కుబేరుడి దగ్గర తన కల్యాణానికి అప్పు చేసినప్పుడు కుబేరుడికి వ్రాసి ఇచ్చిన అప్పుపత్రం ( ప్రామిసరీ నోటు ) అని చెప్పబడుతున్న దేవనాగరి లిపిలో లోహపురేకు మీద రాసివున్న ఈ పత్రాన్ని వరాహస్వామి పీటం క్రింద భద్రపరిచినట్టు చెబుతారు.

నెట్ లో ( సోషల్ మీడియా లో ) దొరికిన సమాచారం ఆధారంగా...

వైభవ్  కు గాలిలో తేలిపోతున్నట్టుంది.కానీ  తాను నిజంగా గాలిలోనే తేలిపోతున్నట్టు అర్థమయ్యేసరి ముచ్చెమటలు మూడు సెంటీమీటర్ల మేరకు బాడీని ఆక్రమించుకున్నాయి. కొత్తగా కొన్న

 జాగ్వార్ లో లాంగ్ డ్రైవ్ అనుభవాన్ని సెల్ఫీలో బంధించి వాట్సాప్ లో పేస్ బుక్ లో ఇన్ స్టాగ్రామ్ లో ట్విట్టర్ లో పోస్ట్ చేద్దామనుకున్నారు.
షో రూమ్ నుంచి కారును రోడ్డు మీదికి తీసి కొబ్బరికాయలు గట్రా కొట్టే అలవాటు లేనందున డైరెక్ట్ గా కాసేపు లాంగ్ డ్రైవ్ చేసి తన ఫియాన్సీకి ఫోన్ చేసి " తనను రెడీగా " ఉండమని చెప్పి తనతో పాటు ట్యాంక్ బండ్ కు వెళ్లి ఓసారి బుద్ధుడిని పలకరించి వద్దామనుకున్నాడు.కుడికాలును యాక్సిలేటర్ మీద పెట్టి " హాలో " అని పలకరించేలోపే పికప్ వేకప్ కాల్ లా పెద్ద సౌండ్ తో దూసుకువెళ్లింది.
కారు రోడ్డు మీద దూసుకువెళ్లడం...విమానంలా పరుగులు తీయడం వాకే ...కానీ విమానం టేకాఫ్ తీసుకున్నట్టు పైకి లేవడం ఏమిటి ? వైభవ్ చూస్తూ ఉండగానే కారు బేగం పేట ఫ్లై ఓవర్ ఎక్కి ..అక్కడి నుంచి ఫ్లై అయ్యింది...విమానం టేకాఫ్ తీసుకున్నట్టు..మెల్లిగా పైకి లేచింది.
ఒకప్పటి బేగం పేట ఎయిర్ పోర్ట్ ముందు నుంచి వెళ్తున్నందున..ఏమయినా ఆత్మ జాగ్వార్ లోకి దూరి సింబాలిక్ గా గాలిలోకి ఎగిరిందా అన్న అనుమానం వచ్చింది.అనుమానం అరవై కిలోమీటల స్పీడ్ లో ఉండగానే నిజం నూటా ఎనభై కిలో మీటర్ల స్పీడ్ లో పైకి లేచి పైపైకి వెళ్తూనే వుంది.

కెవ్వుకెవ్వుమని కేక వేయడనికి కూడా ధైర్య సరిపోలేదు.తన కేకకు ఎక్కడ కారు కొండపడిపోతుందా అన్న భయం మిల్లీమీటర్ నుంచి మొదలై కిలోమీటర్ వరకూ సా...గిం...ది.

భయం,తో కెవ్వున కేక వేయాలో అలాగే స్పృహ తప్పి పడిపోవాలో కూడా అర్థం కానీ సిట్యుయేషన్ లో వుండిపోయాడు.ఒక్కసారి తాను డ్రైవ్ చేస్తూ కల కంటున్నానేమో అనే భ్రమలో కారు గ్లాసెస్ కిందికి దించి కళ్ళు తిరిగిపడిపోయే పరిస్థితి తెచ్చుకున్నాడు.

ఎందుకంటే తాను కల కనడం లేదు... తాను చూస్తున్నది నిజం.. కారు రయ్ మంటూ విమానం టేకాఫ్ తీసుకున్నట్టు పైకి వెళ్తుంది.యాక్సిలేటర్ నుంచి కాలు తీసేసాడు చిన్న ఆశతో ..అయినా నో యూజ్ ...కారు వెళ్తూనే  వుంది.

" తను  జాగ్వార్ కారు కొన్నాడు..డ్రైవ్ చేయడానికి బయటకు తీసాడు...డీజిల్ కూడా కొద్దిగానే  కొట్టించాడు..జస్ట్ టెస్ట్ డ్రైవ్ మాత్రమే కదా అని.

వైభవ్ మనసులో  ఏదో అనుమానం తంతుంది.ఒక్కసారిగా తలా బయటకు పెట్టిన వైభవ్ కు చల్లగా ఏదో తగిలింది.తీరా కళ్ళు నులుముకుని మరీ చుస్తే ఓ మేఘం బయటకు పెట్టిన తలను టచ్ చేసుకుంటూ వెళ్ళింది. అక్కడక్కడా మేఘాలు వాకింగ్ చేస్తున్నట్టు వున్నాయి.

తాను రాజమౌళి సినిమాను చూస్తున్నాడా ? గ్రాఫిక్స్ రెచ్చిపోయి మరీ తన విశ్వరూపం చూపించినట్టు..అక్కడక్కడా

# టార్గెట్
...789

**దేశంకోసం ప్రాణాల్ని సైతంగా పెట్టే దేశ భక్తుడతను, దేశద్రోహం నేరం మీద తను పట్టించి, ఉరిశిక్ష విధింపజేసిన ఆ అమ్మాయి చిన్న తనంలో తప్పిపోయిన తన కన్నకూతురనే నిజం తెలిసి తల్లడిల్లిపోతాడు. తండ్రి ప్రేమ, దేశభక్తి సరిహద్దు సంఘర్షణలో నలిగిపోతాడు. చివరికి అతడు తీసుకున్న నిర్ణయం ఏమిటి?**

కర్తవ్య నిర్వహణ వైపు నేను వేసే ప్రతి అడుగు నా వ్యక్తిగత జీవితానికి తీవ్ర విఘాతమవుతోంది. నా ఊపిరి చివరి క్షణం కర్తవ్య నిర్వహణే కావాలని నా కోరిక.

ఎక్కడ అన్యాయం, అరాచకం తలెత్తి, నా దేశ సమైక్యతకు భంగం వాటిల్లుతుందో, ఎక్కడ నా తల్లి భారతి కంటతడి పెడుతుందో, ఎక్కడ దేశద్రోహుల స్వార్థచింతన ఉపిరి పోసుకుంటుందో, అక్కడ నేను నా ప్రాణాలను పణంగా పెడతాను.

***

ఉజ్వల నర్సింగ్‌హోమ్.

ఓ నడివయస్కుడు కంగారుగా సీనియర్ డాక్టర్ సుగుణాదేవి రూమ్‌లోకి వచ్చాడు. "డాక్టరుగారూ మా అమ్మాయి పరిస్థితి సీరియస్‌గా ఉంది. గంటనుండి నొప్పులు పడుతోంది" కంగారుగా చెప్పాడు.

డాక్టరు సుగుణాదేవి హెడ్‌నర్స్‌ని పిలిచింది.

"గంటనుండి నొప్పులు పడుతుంటే ఏం చేస్తున్నారు?"

గంటనుండి తాను జూనియర్ డాక్టర్ బెడ్‌రూమ్‌లో వున్నారని చెబితే ఏం జరుగుతుందో తెలిసిన ఆ నర్స్, రెడీమేడ్ ఆన్సర్ చెప్పింది. "లేదు మేడం, మామూలు నొప్పులుట పెద్ద సీరియస్ కాదు"

"ఐసీ" తలపంకించింది. "పద నేనూ వస్తాను" అంటూ హెడ్‌నర్స్ వెంట నడిచింది.

ప్రాణాలరచేతిలో పెట్టుకుని ముందుకు కదిలింది నర్స్.

"మీ అమ్మాయి పేరేమిటి?" నడుస్తూనే అడిగింది అతడ్ని డాక్టర్.

"ధరిత్రి" చెప్పాడు.

"మీ అల్లుడేం చేస్తాడు?"

"దేశాన్ని ఉద్ధరిస్తాడు"

ఒక్కక్షణం అర్ధంకానట్టు చూసింది. కోపం, కసి కలిసి వచ్చినట్టుగా వున్నాయతని మాటలు.

తను చేసిన పొరపాటు ఏమిటో అతనికర్థమయింది.

"క్షమించండి డాక్టర్" తలొంచుకుని అన్నాడు.

"ఫర్వాలేదు చెప్పండి. మీ అల్లుడేం చేస్తాడు?"

"సిబిఐ ఆఫీసర్"

ఆగి ఆశ్చర్యంగా చూసింది. అతను చాలా మామూలు మనిషిలా ఉన్నాడు. ఓ సిబిఐ ఆఫీసర్ మామలా లేడు. మరొకరైతే అల్లుడి హోదాని తమ హోదాగా చూపించుకుని నానా హంగామా చేసేవారు.

"మా అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. నిజం చెప్పాలంటే నాకీ పెళ్ళి ఇష్టం లేదు. పెళ్ళయ్యాక నా కూతురుతో మాటలు మనేసారు. కానీ ఇదుగో ఇలా నొప్పులు పడుతుందని తెలిసి పాపం, తల్లిలేని పిల్లండి, చిన్నప్పట్నుంచి గారాబంగా పెంచాను. అందుకే పట్టింపులు మాని వచ్చాను" అతను తన బాధ వెళ్ళబోసుకుంటున్నాడు.

"మీ అల్లుడెక్కడ?" ఆరో నెంబర్ వార్డులోకి అడుగుపెడుతూ అడిగింది.

"నా కోపమంతా అందుకేనండి. కనీసం భార్య నొప్పులు పడుతుంటే తనేమో దేశద్రోహులు, ఖూనీకోరులంటూ వాళ్ళగూర్చే అస్తమానం ఆలోచిస్తాడు."

ధరిత్రి దగ్గరికి వచ్చింది డాక్టర్ సుగుణాదేవి. "డాక్టర్... భరించలేని నొప్పులు" అవస్థపడుతూ చెప్పింది.

"పండంటి బిడ్డ కావాలాంటే ఆ మాత్రం నొప్పులు పడకపోతే ఎలా?" నవ్వుతూ ఆమెని పరీక్షించసాగింది.

"మరేం ఫర్లేదు, మరో గంటలో పండంటి బిడ్డను ప్రసవిస్తావు" చెప్పింది డాక్టర్.

"థాంక్యూ డాక్టర్" ధరిత్రి కళ్లనిండా తృప్తి.

"మీవారు సిబిఐ ఆఫీసరటగా!" ఆమె మూడ్‌ను డైవర్ట్ చేస్తూ అడిగింది డాక్టర్.

"అవునండి. చాలా స్ట్రిక్ట్ ఆఫీసర్" గర్వంగా చెప్పింది ధరిత్రి.

భర్త ప్రసక్తి రాగానే ఆమె మనసు ఆనందంలో తేలిపోయింది.

"మీరొచ్చేసరికి పండంటి బిడ్డను కానుకగా ఇస్తాను" మనసులో అనుకుంది ధరిత్రి.

ధరిత్రి మౌనాన్ని మరోలా అర్థం చేసుకొన్న డాక్టర్ "మీవారిని పిలిపించమంటావా?" అడిగింది.

"నో...నో... వద్దు డాక్టర్, ఆయనకు డ్యూటీ ఆరో ప్రాణం . ఈ పంచ ప్రాణాలు ఆయనవే. అతని కర్తవ్య నిర్వహణను నా కోసం పణంగా పెట్టొద్దు. ఆయనకు ఏమాత్రం అవకాశం ఉన్నా వచ్చేవాడు. ఏదో ఇంపార్టెంట్ వర్క్ వుండివుంటుంది" అంది. అప్పుడే మళ్ళీ కడుపులో సన్నగా ప్రారంభమైంది నొప్పి.

అదే సమయంలో...

***

ఇంటరాగేషన్ సెట్‌లో...

"ఖాన్"

జిత్తులమారి ఖాన్.

తను అనుకున్న పనిని సాధించడం కోసం, ఎంతటి అరాచకాన్ని అయినా సృష్టించడానికి వెనుకాడని వ్యక్తి.

అతని రెండు చేతులకు గొలుసులు కట్టబడి ఉన్నాయి. ఒంటిమీద చొక్కా లేదు. కండలు తిరిగిన అతని బాడీలో ప్రతీ అంగుళం కన్నింగ్ నేచరే!




# ఒకే ఒక జీవితం

> ఈ ప్రపంచంలో ప్రతివ్యక్తి ఓ చరిత్ర సృష్టించే స్థితికి ఎదగాలని, అలా ఎదగని వాళ్ళు గొప్పవాళ్ళు కాదని చెప్పడం నా ఉద్దేశం కాదు. ప్రతీ వ్యక్తి తనకంటూ ఓ గుర్తిపును సాధించాలి. అది ఏ రంగంలోనైనా... మీరు చేస్తున్న పనిపట్ల మీరు పూర్తిగా సంతృప్తిని అనుభవించాలి. అలాంటి తృప్తికరమైన జీవితం మీరు అనుభవిస్తున్నారా?

ఒక్కసారి ఆలోచించండి. మీరు ఎంత సాదాసీదాగా బ్రతుకుతున్నారు? మీ గురించి ఎంతమందికి తెలుసు? మీ గురించి మీ స్నేహితులకు, బంధువులకు, మీ ఆఫీసు స్టాఫ్‌కు మాత్రమే తెలుసు. సచిన్ టెండుల్కర్ గురించి, మహేష్ బాబు గురించి, ఇళయరాజా గురించి, ఐశ్వర్యరాయ్ గురించి, అమితాబ్ గురించి, అంబానీ, ముఖేష్‌ల గురించి, టాటా బిర్లాల గురించి, పి. సుశీల గురించి, రెడ్డీస్ ల్యాబ్, విప్రో ప్రేమ్‌జీ ఇలా ప్రముఖుల గురించి చాలా మందికి తెలుసు. కొందరు, రాష్ట్రంలో, మరికొందరు దేశంలో, ఇంకొందరు ప్రపంచంలో పాపులర్... మరి మీరు?

ఆ దిశగా ఎందుకు ప్రయత్నించదు? అందరూ సెలబ్రిటీస్ కావాలని, అందరూ క్రీడాకారులో, కళాకారులో కావాలని చెప్పడం లేదు. మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరుచుకోండి. మీరు జీవిస్తోన్న జీవితంలో

# ఇష్టాన్ని చంపేసే...కోపం

నేను కోపాన్ని...
నాకు విచక్షణ లేదు.
వివేకం లేదు. ఉద్రేకం
తప్ప...
నేను తారస్థాయిలో
ఉన్నప్పుడు
ఉన్మాదినౌతాను. నా
కోపాన్ని ఆయుధంగా
ప్రయోగించే వ్యక్తి
చేతిలో విధ్వంసకర
క్షిపణిని అవుతాను.
ఆ తరువాత జరిగే
పరిణామాలు ఎంత
విషాదమైనా, ఎంత
బాధకరమైనా ఎంత
జుగుప్సాకరమైనా
నాకు సంబంధం
లేదు. ఎందుకంటే
నేను కోపాన్ని...
ఈ కోపమే మీ
ఆత్మీయుల్లో మీపై
వున్న ఇష్టాన్ని
చంపేస్తుంది.

మీరు మీలోని కోపాన్ని నియంత్రించుకోగలిగితే జీవితాన్ని జయించవచ్చు. ఈ స్టేట్‌మెంట్ మీరు అంగీకరించలేకపోతున్నారా? కోపం అంటే ఏమిటి? మనలోని విచక్షణను దెబ్బతీసే ఆయుధం. మానవ సంబంధాలను విచ్ఛిన్నం చేయగల శత్రువు. రక్తపాతాలు సృష్టించే విధ్వంసకర క్షిపణి. కోపానికి ఇంత శక్తి ఉందా? అని ప్రశ్నించుకుంటే ఇంతకన్న ఎక్కువ శక్తే. ఆ శక్తి దు...ష్ట...శ...క్తి..!

మనలో కోపం పెరిగితే ఎడ్రినల్ గ్రంథులు ఒక్కసారిగా ఎడ్రినాల్‌ను, కోర్టిసాల్ వంటి స్ట్రెస్ హార్మోన్లను ఒంట్లో వెల్లువెత్తిస్తాయట. మెదుడు నెరెడ్రినలిన్ హార్మోన్‌ని సరాసరి గుండెలోకి విడుదల చేస్తుంది. దాంతో గుండె కొట్టుకునే వేగం అయిదు రేట్లు ఎక్కువవుతుంది. ఒంట్లోనే రక్తనాళాలు ఒక్కసారిగా సంకోచిస్తాయి. రక్తపోటు గణనీయంగా పెరుగుతుంది. రక్తంలోని కొవ్వు విడుదల అవుతుంది. దీనివల్ల అనారోగ్య సమస్యలు. ఇది ఎవ్వరు

# అందమైన అబద్ధం.. ఆపై మీ ఇష్టం

యుద్ధంలో, యుద్ధతంత్రంలో భాగంగా 'అశ్వత్థామ హతః కుంజరః అన్నారు. అది కురుక్షేత్రం. ప్రస్తుత పరిస్థితుల్లో హరిశ్చంద్రుడిలా అంతా నిజమే చెబుతా అంటే లౌక్యం ఒప్పుకోదు. కొన్ని అబద్ధాలు... అందంగా ఉంటాయి. ఆ అబద్ధాలు "అందమైన అబద్ధాలు" అయితే...!

"నిద్ర లేవగానే నీ మొహం చూస్తే ఎంత బావుంటుందో తెలుసా..." అని మీ శ్రీమతితో అంటే... ఆవిడ మొహంలో వేనవేల వోల్టుల కాంతి, మీ పడగ్గదిని మరింత శోభాయమానంగా మారుస్తుంది. "ఏమండీ... మీరెంత అందంగా ఉన్నారో మీకే తెలియదు. నాకు మాత్రమే తెలుసు" అంటే శ్రీవారి మొహంలో కనిపించే ఆనందం, మరో పట్టుచీర కొనిచ్చే లెవల్లో ఉంటుంది.

"మీ మంచితనం ఈ ప్రపంచానికి తెలుసు" అంటే... అవతలి వ్యక్తి ప్లాట్ అవ్వడం ఖాయం. ఒక అందమైన అబద్ధం, ఒక పొగడ్త మనుష్యుల్లోనికోపాన్ని, ద్వేషభావాన్ని, అసహనాన్ని పోగొడుతుంది. చాలా కుటుంబాల్లో ముఖ్యంగా భార్యాభర్తల్లో గొడవలు రావడానికి అల్లకల్లోలాలు ఆక్రమించడానికి కారణం ఈ అందమైన అబద్ధాలు లేకపోవడమే.

ఓ మంచి పనికోసం, ఓ సఖ్యతకోసం అందమైన అబద్ధాన్ని అస్త్రంలా ప్రయోగించవచ్చు. "ఏం చేస్తున్నారు?" అనే ప్రశ్నకు "ఎప్పుడూ నీ గురించే ఆలోచిస్తూ ఉంటాను!" అనే సమాధానం అందంగా మాంచి రొమాంటిగ్గా ఉంటుంది. ఈ డ్రెస్ ఎలా ఉందనే క్వశ్చన్‌కు, "మీరే డ్రెస్‌లో అయినా బావుంటారు. ముఖ్యంగా ఈ డ్రెస్ మీకు బాగా సూట్ అయింది" అనే ఆన్సర్ అద్భుతంగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vijayarke+Nalugu+Navalalu**

* * *